## ఇళ్లు నిర్మించండి.. ఆర్థిక సాయం పొందండి



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 05 జులై, 2025 | పేజీలు :08




## ఎస్ఆర్ఎస్‌పి కాలువ భూములు కబ్జా చేయొద్దు

**ప్రజాపక్షం/ముత్తారం :** ఎస్సారెస్పీ కెనాల్ కాలువ సంబంధిత భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవని ఇరిగేషన్ ఏఈ షమీ రోద్దీన్ హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి మానేరు వరకు ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ కాలువను కొంతమంది వ్యక్తులు పూడ్చివేసి సాగు భూముల మారుస్తూ కెనాల్ కాలువ భూములను కబ్జా చేస్తున్నారనే సమాచారం మేరకు స్పందించిన ఇరిగేషన్ అధికారులు శుక్రవారం కెనాల్ కాలువ భూములను కబ్జా చేసిన సంబంధిత వారితో మాట్లాడి ఇలాంటి తప్పులు మరోమారు చేయవద్దంటూ హెచ్చరిస్తూ వారిచే కెనాల్ కాల్వలను మళ్లీ యధావిధిగా జెసిబి సహాయంతో తవ్వించారు. మరోమారు కాలువ భూములను కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఏఈ హెచ్చరించారు. ఏ ఈ వెంట రమేష్, రామరాజు తోపాటు సిబ్బంది ఉన్నారు.

## సమ్మెతో కేంద్రం మెడలు వంచుతాం

### జెఎసి సంఘాల నాయకులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి లో జూలై 9 న సార్వత్రిక సమ్మె చేసి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచాలని సింగరేణి జేఏసీ సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు, టిబిజికేఎస్ మరియు ఐఎఫ్టీయు నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, ఆరెపెల్లి శ్రీనివాస్, మెండె శ్రీనివాస్, మిర్యాల రాజిరెడ్డి, కట్ట విశ్వనాథం లు కార్మికుల కు పిలుపునిచ్చారు.శుక్రవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2వ ఇంక్లైన్ లో జరిగిన జేఏసీ సంఘాల గేట్ మీటింగ్ లో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను విభజించడాన్ని వారు వ్యతిరేకించారు. ఇట్టి లేబర్ కోడ్ లు అమలు చేస్తే ఇప్పుడు పొందుతున్న సౌకర్యాలు, హక్కులు ఉండవని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల చర్యలను పెంచి పోషిస్తుందని వారు విమర్శించారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా అనేక సంవత్సరాల నుండి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని వారు ఆరోపించారు. సింగరేణి లో కార్మికుల తో పాటు కాంట్రాక్టు కార్మికులు కూడా తమ హక్కులను ను కాపాడుకునేందుకు జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపును సింగరేణి లో జూలై 9 న విజయవంతం చేయాలని వారు కార్మికుల ను కోరారు. ఇంకా ఈ సమావేశంలో జేఏసీ సంఘాల నాయకులు కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం, రంగు శ్రీను, పొన్నాల వెంకటయ్య, గుండెటి శ్రీనివాస్, సిరిపురం నర్సయ్య, ఏ.శంకర్, యు.రాములు, వడ్డెపెల్లి శంకర్, ఉప్పులేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గుణపాఠం చెబుతాం



**ప్రజాపక్షం/ కాసిపేట :** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, జూలై 9న నిర్వహించే సమ్మెతో కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక సంఘాల జెఎసి నాయకులు అన్నారు. శుక్రవారం మందమర్రి ఏరియా కాసిపేట ఒకటవ గనిలో జెఎసి ఆధ్వర్యంలో కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడుతరాల కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను, చట్టాలను రద్దు చేస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లుగా చట్టాలను విభజించి, కార్మిక సంఘాలు, వేతన కమిటీలు లేకుండా చేస్తూ కార్మికుల హక్కులను హరిస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందని తెలిపారు. ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం ప్రతిఒక్కరు పాల్గొనాలని, సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం దేశవ్యాప్తంగా జరిగే సమ్మెకు సంబంధించిన గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముస్కె సమ్మయ్య, సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్, ఐఎన్ టియుసి సెంట్రల్ ఆర్గనైజర్ సెక్రటరీ బన్న లక్ష్మ ణ్ దాస్, టిబిజికెఎస్ జనరల్ సెక్రటరీ కె సురేందర్ రెడ్డి, ఎఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, బెల్లంపల్లి బ్రాంచ్ కోశాధికారి ఎస్ నాగేశ్వరరావు, రాజేందర్, బైరి శంకర్, పిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాల సంఖ్య పెరగాలి

### నిజామాబాద్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి వైద్యాధికారులకు సూచించారు. ఈ విషయమై జిల్లా వైద్యారోగ్య శాఖ పనితీరులో స్పష్టమైన మార్పు రావల్సిందేనని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జిల్లా వైద్యారోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ సుధీర్ఘ సమీక్ష జరిపారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, హెల్త్ సబ్‌సెంటర్ల వారిగా వాటి పనితీరును సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యులు సిబ్బంది ఖాళీలు, సమకూర్చాల్సిన సదుపాయాలపై కలెక్టర చర్చించి పలు సూచనలు చేశారు. సమీక్ష జిల్లా వైద్యారోగ్యాధికారిణి డాక్టర్ రాజశ్రీ, వివిధ విభాగాల వైద్యాధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమరయ్య సేవలు అపూర్వం



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** తెలంగాణ పోరాటానికి భూమి భుక్తి విముక్తి పోరాటంలో అసువులు బాసిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, పట్టణ కార్యదర్శి పంతం రవి లు కొనియాడారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య 79వ జయంతిని పురస్కరించుకొని సిపిఐ కార్మిక భవనం సుభాష్ నగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ భగత్ సింగ్ అని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అన్నారు. అమెరికా విప్లవానికి బ్లోస్టన్ ట్రిపాటి. రష్యా విప్లవానికి బ్లడీ సండే 1857 సిపాయిల తిరుగుబాటుకు జంతువుల చర్మాన్ని తూటాలకు వాడడం ఏ విధంగా కారణమో విషమూరు దేశముకు తూటాలకు కడివండి గ్రామంలో అమరుడైన దొడ్డి కొమరయ్య కారణమయ్యారని అన్నారు. ఆయన చూపిన స్ఫూర్తితోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేక వేల మంది అమరులయ్యారని, వేలాది ఎకరాల భూములు పేదలకు పంచపడ్డాయని వారు అన్నారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు, ఎలిగేటి రాజశేఖర్, రాజమల్లు,దేవయ్య,పండుగ పోచయ్య ఉన్నారు.

## ఆత్మీయతా అభివృద్ధి కార్యక్రమం ప్రారంభం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఆత్మీయతా అభివృద్ధి కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రాజెక్టు శక్తి అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రాజెక్టు శక్తి కార్యక్రమం అమలు కోసం పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పాఠశాలల్లో విద్యార్థులు తమ పాఠశాలలను సురక్షిత, గౌరవ భరితమైన స్థలంగా భావించి, సమానంగా పాల్గొనే విధంగా ఒక ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించబడిందని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మీయత భావం పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు లింగ భేదం లేకుండా తరగతులలో, పాఠశాల కార్యకలాపాలలో సమానంగా పాల్గొనడానికి అవకాశం కల్పించబడుతుందని, ప్రతి విద్యార్థి గౌరవించబడినట్టు, అంగీకరించబడినట్టు, చేర్చబడినట్టు, మద్దతు లభిస్తున్నట్టు అనుభూతి చెందే వాతావరణాన్ని పాఠశాలల్లో ఏర్పరచడమే దీని లక్ష్యమని అన్నారు.పాఠశాలోని హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు కూడా తాము గౌరవించబడినప్పుడు, అంగీకరించబడినప్పుడు తమలో ఉత్తమతనం బయటపెడతారని, అదే విధంగా విద్యార్థులకూ అదే అవకాశాన్ని కల్పించాలని, పాఠశాల వారికో సురక్షిత స్థలంగా అనిపిస్తే మాత్రమే వారు ఉత్సాహంతో తరగతులకు హాజరవుతారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మొదటి దశగా డేటా సేకరణ చేపడుతున్నారని , విద్యార్థుల భావజాలాన్ని అర్థం చేసుకోవడానికి, అవసరాలను గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణా వర్క్‌షాప్ నిర్వహించబడుతోందని, ఇందులో డేటా ఎలా సేకరించాలి, దాన్ని ఎలా విశ్లేషించాలి అనే అంశాలపై శిక్షణ అందిస్తామని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా తరలిన ముత్తారం నాయకులు

**ప్రజాపక్షం/ముత్తారం :** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే అధ్యక్షతన జరగనున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,ముఖ్య నాయకుల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొనడానికి పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లోని ముత్తారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చోప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సభకు తరలి వెళ్లారు.



# ప్రశ్నించే విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు

**ప్రజాపక్షం/వీణవంక:** పాలించే చేతగాని ప్రజాప్రభుత్వం ప్రశ్నించే విధ్యార్థి సంఘ నాయకులను అరెస్టులు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి అప్పని హరీష్‌వర్మ అన్నారు. కాంగ్రెస్ బహిరంగ సభ నేపథ్యంలో బిఆర్ఎస్వి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సంధర్భంగా హరీష్ వర్మ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం దశాబ్దాల కాలంలో ఆంధ్రపెత్తందారుల ప్రభుత్వంపై ఉద్యమాలు చేసిన తమకు అరెస్టులు, కేసులు కొత్తేమీ కాదన్నారు. నిర్బంధాలు చేసి పోరాటాలను అణచివేయలేరన్నారు. ప్రశ్నించే విధ్యార్థి సంఘ నాయకులపై ఇంటలిజెన్స్, ఎస్‌బి వ్యవస్థ పూర్తి నిఘా ఉంచడంపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ఏంటో స్పష్టమవుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఇంటలిజెన్స్, ఎస్‌బి వ్యవస్థ పనిచేయాలని కానీ ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ ఈ రాష్ట్ర తుగ్లక్ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలకు పనిచేయడానికి సిగ్గుపడాలన్నారు. విద్యావ్యవస్థను, పోలీసు వ్యవస్థను తన ఆధీనంలో పెట్టుకుని పూర్తిగా విచ్చిన్నం చేస్తున్నారని, వెంటనే సంబంధిత శాఖలను మంత్రులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి విద్యాజ్యోతి పథకాన్ని అమలు చేయాలన్నారు.



## వివేకానందుడి ఆశయాలు ఆదర్శప్రాయం

**ప్రజాపక్షం/రామడుగు:** నేటి యువత స్వామి వివేకానందుడి ఆశయాలను, స్పూర్తిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి రాజేశ్వరి, స్థానిక ఎస్ఐ రాజు, ఎంఈవో వేణుకుమార్‌లు అన్నారు. వివేకానందుడి వర్ధంతి సంధర్భంగా మండలంలోని వెదిర ఎక్స్‌రోడ్డులో జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు ఆద్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. ముఖ్య అతిధులుగా వారు విగ్రహానికి నివాళులర్పించారు. యువత చిన్న వయస్సులో చెడు ప్రలోభాలకు, వ్యసనాలకు బానిసలుగా మారవద్దని, సన్మార్గంలో పయనించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు జవ్వాజి హరీష్, మేకల ప్రభాకర్ యాదవ్, మోడీ రవీందర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి మల్లిఖార్జున్, నాగుల రాజశేఖర్ గౌడ్, నేరెళ్ల ఆంజనేయులు, లేఖ రాజు, కిరణ్ తేజ, యువజన సంఘాల సమితి నాయకులు అమ్మిరిశెట్టి భూంరెడ్డి, కొలిపాక కమలాకర్, గుండేటి శ్రీనాథ్, పర్యాల అశోక్ రెడ్డి, అలువాల శంకర్, పోచంపల్లి నరేష్, కటకం మనీష్, కొల్లూరి అనిల్, అక్షయ్ యాదవ్, అశోక్, ఐలయ్య, సందీప్, సాయి ప్రసాద్, శ్రీనివాస్, సాయి కిరణ్ రెడ్డి తదితరులున్నారు.




## హైదరాబాద్‌కు ఇల్లందకుంట శ్రేణులు




**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం సంధర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల పారీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆద్వర్యంలో హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరై దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఇల్లందకుంట మండల గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## నాణ్యమైన తునికాకు సరఫరా చేయాలి

**ప్రజా పక్షం / మెట్ పల్లి :** ఎఐటియుసి అధ్వర్యంలో మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామం సెంటర్‌లో శివాజీ బీడీ కార్మికులకు సరఫరా చేసే నాసరిక తూకం వాసను తీసుకొని నాణ్యతమైన తునికాకు సప్లై చేసి నెలకు సరిపడా ముడి సరుకు ఇచ్చి చేతనిండా పని ఇవ్వాలని తెలంగాణ ఏఐటీయూసీ బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యిదర్మి ఎండి మౌలానా, సుతారి రాములు డిమాండ్ చేశారు. పట్టణంలోని శుక్రవారం రోజున శివాజీ బీడీ 32 బ్రాంచ్ దగ్గర బీడీ కార్మిక మహిళలు ధర్నా చేశారు. ఈ సం ద ర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా బీడీ ఫ్యాక్టరీ నుండి నాసరికం ఆకు బీడీలు ఇస్తే 1000 బీడీలకు ఇచ్చ ఆకు 500 లకు సరపోతుందని మిగతాది కొనుగోలు చేసే పరిస్థితి వస్తుందని ఆవేద వ్యక్తం చేశారు. ఈ నాసి రకం తునికాకు సరఫరా నిలిపి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్మి ఎండి ఉస్మాన్ ,బీడీ కార్మిక సంఘం నేతలు రాజన్న. లత. తదితరలు పాల్గోన్నారు.




## పారడైజ్ పాఠశాలలో మెహందీ



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామంలోని పారడైజ్ పాఠశాలలో శుక్రవారం మెహందీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని బాలికలు పాల్గొని వివిధ నమూనాలతో, ఆకృతులతో డిజైన్లతో తమ తోటి విధ్యార్థినుల చేతిపై మెహందీ వేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాఠశాల చైర్మన్ డాక్టర్. పి.ఫాతిమారెడ్డి హాజరై మాట్లాడుతూ భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా మెహందీ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆషాడమాసంలో వచ్చే చర్మ వ్యాధుల నుంచి రక్షించి చర్మ సౌందర్యానికి మెహందీ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## 200 వాహనాలతో సభకు తరలిన వెలిచాల రాజేందర్

**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి:** హైదరాబాదులో శుక్రవారం జరిగే ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరయ్యే బహిరంగ సభకు కరీంనగర్ నుంచి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు భారీ ర్యాలీతో తరలివెళ్లారు. కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయం వద్ద హైదరాబాద్‌కు వెళ్లే వాహనాల శ్రేణిని జెండా ఊపి ప్రారంభించారు. 200 వాహనాలతో కాన్వాయ్‌గా వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పోరేటర్లతో కలిసి కరీంనగర్‌లో భారీ ర్యాలీ మధ్య ప్రజలకు అభివాదం చేసుకుంటూ రాజేందర్‌రావు హైదరాబాద్‌కు వెళ్లారు. రాజేందర్ రావు గీతాభవన్ చౌరస్తాలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా రాజేందర్‌రావు మాట్లాడుతూ మల్లిఖార్జున ఖర్గే సభతో బిజెపి, బిఆర్ఎస్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ బహిరంగ సభకు వేలాది మంది స్వచ్చందంగా కాంగ్రెస్ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు తరలివస్తున్నారని తెలిపారు. జైభీమ్, జైబాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా దేశంలోనే కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి సభ హైదరాబాద్‌లో జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో సకలజనుల హితమే లక్ష్యంగా పాలన సాగుతున్నదని, సబ్బండ వర్గాల ప్రజలు ఆనందంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును మెచ్చుకుంటున్నారన్నారు. రైతులు, పేదల సంక్షేమం కోరుకునేది కాంగ్రెస్ ప్రబుత్వమేనని తెలిపారు. హైదరాబాద్ సభకు కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు స్వచ్చందంగా వందలాది మంది తన వెంట హైదరాబాద్‌కు తరలిరావడం అభినందనీయమన్నారు. అంతకుముందు కొత్తపెల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రోశయ్య ఉమ్మడి ఏపిలో ఆర్థిక శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు,డివిజన్, గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## క్యాంపస్ ప్లేస్మెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మదర్ థెరిస్సాఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు శనివారం రోజున నిర్వహించనున్న క్యాంపస్ ప్లేస్మెంట్స్ బ్రోచర్ని ఆవిష్కరించారు. ప్రముఖ కంపెనీలు ఫాక్స్ కాన్, రైటర్, తేజస్ నెట్వర్క్, ముత్తూట్ ఫైనాన్స్, టాటా టెలి సర్వీస్, టీం లీస్, జెన్ టెక్నాలజీస్, ప్రీమియర్ ఎనర్జీ వారు కళాశాలను సందర్శించి క్యాంపస్ సెలెక్షన్స్‌ను నిర్వహించనున్నారు. ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నటువంటి ఇంజనీరింగ్, ఎంబీఏ విద్యార్థులు అర్హులుగా పేర్కొన్నారు .కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యధునిక ప్రయోగశాలలు, మౌలిక సౌకర్యాలు ఉద్యోగ సాధనలో ఉపయోగపడుతున్నాయన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత మాట్లాడుతూ తమ కళాశాలలో వంద శాంతం ప్లేస్మెంట్స్ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల నైపుణ్యం పెంపొందించడంతో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ నియామకాలలో ముందున్నామన్నారు. కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు పలు కార్యక్రమాల్లో మంత్రి శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు శనివారం ఉదయం 8 గంటల 30 నిమిషలకు మంథని జూనియర్ కాలేజీ మైదానంలో 35 లక్షల నిధులతో నిర్మించబోతున్న సింథటిక్ (ప్లాస్టిక్) టెన్నిస్ కోర్ట్ మరియు 10 లక్షలతో మైదానంలో చిల్డ్రన్ పార్క్ శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 900 గంటలకు మంథని మున్సిపాలిటీ పరిధిలో బోయిన్ పేట వద్ద ఎకో పార్క్ లో 12 లక్షల తో నిర్మించిన చిల్డ్రన్ పార్క్ ప్రారంభోత్సవము చేయనున్నారు. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు మంథని ,రామగిరి,ముత్తారం, కమాన్ పూర్ నాలుగు మండలాల ప్రభుత్వ పాఠశాలలకు సిఎస్ఆర్ కింద 650 డ్యూయల్ డెస్క్, చైర్స్ ను జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో మంత్రి చేతుల మీదుగా ఉపాధ్యాయులకు అందజేయనున్నారు. జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో 58 లక్షలతో సీడ్స్ ఎన్జీవో ద్వారా నిర్మించిన అధునాతనమైన డిజిటల్ క్లాసులను, లైబ్రరీని ప్రారంభోత్సవము చేయనున్నారు. ఉదయం 10గంటలకు మంథని రావుల చెరువు కట్ట వద్ద ఆధునికరణ కొరకు 4 కోట్ల 5 లక్షల 50వేలతో బ్యూటిఫికేషన్ పనులకు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 10 గంటల30 నిమిషాలకు మంథని మున్సిపాలిటీ పోచమ్మ వాడ పాలకేంద్రం వద్ద ఉష ఇంటర్నేషనల్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో ఉచిత మహిళ కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభోత్సవం, ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టోర్స్ ను సందర్శించనున్నారు.ఉదయం 11 గంటలకు మంథని అయ్యగారి చెరువు కట్ట వద్ద ఆధునికరణ కొరకు 2 కోట్ల 99 లక్షలతో బ్యూటిఫికేషన్ పనులకు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు.ఉదయం 11 గంటల 30 గంటలకు సీతారామ సేవా సదన్ వారి సౌజన్యంతో మంత్రపురి, పరిసర గ్రామ ప్రజలకు బ్రహ్మ తీర్థ ముక్తిదామం (గ్యాస్ ఆధారిత జ్వలన యంత్రం) మంత్రి చేతుల మీద ప్రారంభోత్సవం చేయనున్నారు.మధ్యాహ్నం12గంటలకు మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగపురి వద్ద నిర్మించబోతున్న 2 కోట్ల యాభై ఐదు లక్షలతో 33/11 కెవి సబ్ స్టేషన్ (విద్యుత్ ఉపకేంద్రం) గంగపురిలో శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వ్యక్తిగత పిఏ చంద్రశేఖర్ తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంథని డివిజనల్ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ తనిఖీలో భాగంగా గ్రామ పంచాయతీ రికార్డులను, పారిశుద్ధ్య పనులను పరిశీలించి, గ్రామ పంచాయతీ అనుమతిలేకుండా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదని హెచ్చరించారు.వర్షాకాల దృష్ట్యా సీషనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను సక్రమంగా చేయాలని గ్రామ పంచాయతీ మల్టిపర్పస్ సిబ్బందికి ఆదేశించారు. పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపిశేగ్రిగేషన్‌షెడ్‌లో తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి ఎరువు తయారు చేయాలన్నారు.

# రాష్ట్ర పురోగాభివృద్ధికి కృషి చేసిన గొప్ప నేత రోశయ్య

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి శుక్రవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జరిగింది. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, పలువురు ముఖ్య నేతలు రోశయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.నరేందర్‌రెడ్డిమాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అనేక శాఖలకు మంత్రి పదవులు చేపట్టి ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించిన కొణిజేటి రోశయ్య రాష్ట్ర పురోగాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన మేధా




శక్తితో రాష్ట్రంలో సుపరిపాలన అందించడంతో పాటు తెలంగాణ అభివృద్ధి కోసం తపించిన వ్యక్తిగా నిలిచారు. జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్‌కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు శ్రావణ్ నాయక్, సీనియర్ నాయకులు బొబ్బిలి విక్టర్, నాయకులు దీకొండ శేఖర్, నెల్లి నరేష్, పోరండ్ల రమేష్, ఎండి చాంద్‌పాషా, మాదాసు శ్రీనివాస్, మహేష్, జొన్నల రమేష్, హస్తపురం రమేష్, రూప్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డాం..

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆటో డ్రైవర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, రాష్ట్ర చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారని ఆరోపించారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు,నెలకు రూ. 12 వేల ఆర్థిక సహాయం, ఇళ్లు లేని వారికి ఇళ్ల నిర్మాణం వంటివి హామీ ఇచ్చి,18 నెలలు గడిచినా ఒక్కటి కూడా నెరవేర్చలేదని యూనియన్ నాయకులు మండిపడ్డారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి పథకం తమ ఆదాయాన్ని పూర్తిగా తగ్గించిందని,దీని వల్ల ఇప్పటివ




రకు వంద మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించి, తమను మోసం చేసిన వారికి వ్యతిరేకంగా రాజకీయ నిర్ణయం తీసుకుంటామని వారు స్పష్టం చేశారు.పెద్దపల్లిజిల్లాఅధ్యక్షులు రేకుంట్ల సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల నాంపల్లి,చిలుముల కుమార్,తొగరి సుధాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుధాల సదానందం,జిల్లా కోశాధికారి లంకెల వెంకటేష్,బి పవర్ హౌస్ అడ్డ ప్రధాన కార్యదర్శి ఎస్.కె జబ్బార్,గడ్డపల్లి గ్రామ అధ్యక్షులు బండ సురేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సమ్మేళనానికి తరలిన నేతలు

**ప్రజాపక్షం/జమ్మికుంట:**ఎల్బీ స్టేడియంలో నిర్వహించే రాజ్యాంగ పరిరక్షణ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు ఆదేశాల మేరకు శుక్రవారం జమ్మికుంట పట్టణ,మండల, గ్రామ అధ్యక్షుల ఆద్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమనేని పర్శ రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సదానందం, రాజేశ్వర్‌రావు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాగర్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్యలక్ష్మి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, పాతకాల అనిల్, పోతుల శ్రీనివాస్, పైడిపల్లి అయోధ్య, చంచల శ్రీనివాస్,



మహేష్, ప్రణయ్, ఎగిత అశోక్, మంద అశోక్, ఆడెపు కిరణ్, గడ్డం రమేష్, మిడిదొడ్డి శంకర్, నరసయ్య, సమ్మయ్య, లక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ గౌడ్, సుధాకర్, కమలాకర్, నాయకులు, తదితరులున్నారు.

## వరద ముంపు ప్రాంతాల అభివృద్ధిపై నిర్లక్ష్యం తగదు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** వర్షాకాలం వచ్చిందంటే జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వరద ముంపు ప్రాంతాలైన హౌజింగ్‌బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, రామన్నపల్లె, కృష్ణకాలనీలోని ప్రజలు అరచేతిలో తమ ప్రాణాలను పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన దుస్థితి నెలకొందని జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు వాపోయారు. గత ఇరవై సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారినా పరిస్థితిలో మార్పు లేదన్నారు. నాయకులు మారినా ముంపు ప్రాంతాల్లో కంపు పోలేదని ఎద్దేవా చేశారు. ఈ విషయమై సమస్యను పరిష్కరించాలని గత నెల రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించినా స్పందించడం లేదన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ బిజెపి ఆద్వర్యంలో గాంధీ చౌరస్తా నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రజల సమస్యలపై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి గెలిచిన దగ్గరి నుంచి నియోజకవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, వెయ్యి కోట్ల రూపాయలు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన కౌశిక్‌రెడ్డి కనీసం తన ఎమ్మెల్యే నిధులు నుంచి సైతం ఒక్క పైసా ఖర్చు చేయలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వం నుంచి ప్రశంసపత్రంతో పాటు పారితోషికంగా మూడు కోట్ల రూపాయలను మున్సిపాలిటీకి ఇచ్చారని, ఆ నిధులు వరద ముంపు ప్రాంతాల్లో కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హౌజింగ్ బోర్డు కాలనీ ప్రజలు, నాయకులు, జిల్లా ఒబిసి ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, రమారెడ్డి, కోరె రవి, అప్పం మధు, బచ్చు శివకుమార్, వేముల జగన్, మాజీ కౌన్సిలర్ తుడి రవీందర్, కనుమల్ల లక్ష్మి , కొండపర్తి ప్రవీణ్, అప్పాల రవీందర్, ముకుందా సుధాకర్, రామస్వామి, రాజేష్, రాకేస్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, అప్పాల రవీందర్, ముకుందా సుధాకర్, రామస్వామి, రాజేష్, రాకేష్ ఠాకూర్, కనుమల్ల లక్ష్మి , కొండపర్తి ప్రవీణ్, అప్పాల రవీందర్, ముకుందా సుధాకర్, రామస్వామి, రాజేష్, రాకేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, పల్లపు రవి, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, మేడిపల్లి మహేష్, బోనగిరి ప్రణీత్, కొలకాని అరవింద్, కొండ్ల గణేష్, యాంసాని సమ్మయ్య, బూరుగుపల్లి రాము,రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి ప్రవీణ్, మేక సుధాకర్ రెడ్డి, పోలు వెంకటేష్, మంథని అశోక్, నెల్లి రాజు, సమ్మిరెడ్డి, కొండ్ర సులోచన, గంగాభవాని పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు స్వీకరించిన ఆర్ఐ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల తాసిల్దార్ కార్యాలయంలో నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా నరీన్ సాయి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఆర్ఐ శ్రీధర్, సిరిసిల్లకు బదిలీ కాగా అక్కడ ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న నరీన్ సాయి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీపై ఇక్కడికి వచ్చారు.

## ఎల్ఓసి చెక్కు అందజేత



**ప్రజాపక్షం/ముత్తారం/కమాన్ పూర్ :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్ గ్రామానికి చెందిన నగునూరి అనిల్ కి రెండు లక్షల యాభై వేల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు.కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్ గ్రామానికి చెందిన నగునూరి అనిల్ కి అనారోగ్య వైద్య చికిత్సకి సంబంధించిన నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడికి 2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.రెండు లక్షల 50వేలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మారని పంచాయతీ తీరు!

## ఎక్కడి చెత్త.. అక్కడే..

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారం నిలువలపైశుక్రవారం పలు పత్రికల్లో వచ్చిన వార్త కథనులపై ఉన్నతాధికారులు గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగింప చేయాలంటూ ఆదేశాలు జారీ చేసినప్పటికీ గ్రామపంచాయతీ కార్యదర్శి మాత్రం ససేమిరా అంటూ గ్రామంలో ఎక్కడ చెత్త అక్కడే ఉండడంపై ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉన్నత శాఖ అధికారుల మాటలు కూడా వినని గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ అభివృద్ధి ఏం చేస్తారంటూ ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగింప చేయాలంటూ గ్రామస్తులు వేడుకుంటున్నారు.



# విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్: ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ధీటుగా తయారు చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని కాగజ్‌నగర్ తహసీల్దార్ ఎం. మధుకర్, రూరల్ ఎస్ఐ సందీప్‌లు అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భట్టుపల్లి విద్యార్థులను అదే గ్రామానికి చెందిన దాతలు రామిళ్ల రమేష్, గడమల్ల లత 115 మంది విద్యార్థులకు అందజేసిన టై, బెల్టులను తహసీల్దార్, ఎస్ఐలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని, ప్రతీ ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మి నారాయణ, అనురాధ, ఉపాధ్యాయులు సత్యనారాయణ, పుష్పలత, విలాస్, తాజా మాజీ ఉప సర్పంచ్ భాస్కర్ల శ్రీనివాస్, తిరుపతి, రాజేష్, వర్మ, మల్లీశ్వరి, రమ్యశ్రీ, రవి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి విద్యార్థినికి రాష్ట్ర పతకం



ప్రజాపక్షం / బెల్లంపల్లి : సికింద్రాబాద్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025 లో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన అడిచర్ల అక్షయ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి ఐదో స్థానం సాధించింది. బెల్లంపల్లి లోటస్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న అక్షయ, అండర్ 8 వయో విభాగంలో లాంగ్ జంప్ (స్టాండింగ్ బ్రాడ్ జంప్) ఈవెంట్ లో జిల్లాకు ప్రాతినిధ్యం వహించింది. జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఆమె, రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానంలో నిలిచి ప్రతిభను చాటింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ అందరూ శ్రమిస్తారు కానీ అధికంగా శ్రమించే వారికే విజయాలు సాధ్యమవుతాయని, మా బాలిక చిన్నదైనా, పట్టుదలతో సాధించిన ఈ విజయానికి గర్వంగా ఉందని తెలిపారు. అక్షయను పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు అభినందించారు. చిన్న వయసులోనే రాష్ట్ర స్థాయిలో నిలిచిన అక్షయ భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థినికి శిక్షణనిచ్చిన కోచ్‌ను కూడా ఈ సందర్భంగా అభినందించారు. అథ్లెటిక్స్ రంగంలో బెల్లంపల్లి నుంచి రాష్ట్ర స్థాయిలో ఎదుగుతున్న యువ ప్రతిభగా అక్షయ పేరుగాంచుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తాతయ్య, శిక్షకులు అరుణ, రమేష్, విద్యార్థిని తల్లిదండ్రులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# మేషన్ కాలనీలో పిచ్చిమొక్కల తొలగింపు



ప్రజాపక్షం/సిర్పూర్ టి: సిర్పూర్ టి మండలం మేషన్ కాలనీ నివాసితులకు రెండు రోజుల క్రితం 'ప్రజాపక్షం' దినపత్రికలో ప్రచురితమైన వార్తా కథనం శుభసూచకంగా మారింది. కాలనీలోని మట్టి బాటల వెంబడి పెరిగి అడ్డంకులు సృష్టిస్తున్న పిచ్చిమొక్కల సమస్యపై ప్రచురితమైన కథనానికి స్పందించిన పంచాయతీ కార్యదర్శి తిరుపతి ఆదేశాల మేరకు, పంచాయతీ కార్మికులు యుద్ధప్రాతిపదికన వాటిని తొలగించారు. ఈ చర్యతో కాలనీవాసులు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఇటీవల మేషన్ కాలనీలోని మట్టి బాటల వెంట పెరిగిన పిచ్చిమొక్కల వల్ల ప్రజలు రాకపోకలకు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'ప్రజాపక్షం' పత్రికలో సవివరమైన వార్తా కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి తక్షణమే స్పందించిన పంచాయతీ కార్యదర్శి తిరుపతి, కాలనీవాసుల కష్టాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టారు. రెండు రోజులుగా ఉదయం నుంచి పంచాయతీ కార్మికులు రోడ్డు మార్గంలో ఉన్న పిచ్చిమొక్కలను పూర్తిగా తొలగించి, మార్గాన్ని సుగమం చేశారు. ఈ తక్షణ స్పందన పట్ల మేషన్ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వెలుగులోకి తెచ్చి, అధికారుల స్పందనకు కారణమైన 'ప్రజాపక్షం' దినపత్రికకు, తక్షణ చర్యలు తీసుకున్న పంచాయతీ కార్యదర్శికి, శ్రమించిన పంచాయతీ కార్మికులకు కాలనీవాసులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ చర్యతో కాలనీలో పరిశుభ్రత పెరగడమే కాకుండా, ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యంగా మారింది.

# సిసి కెమెరాలతో నిరంతర నిఘా



ప్రజాపక్షం / జన్నారం : సిసి కెమెరాల ద్వారా నిరంతర నిఘా సాధ్యమవుతుందని, ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం అవుతుందని, నేరాల నియంత్రణలో వీటి పాత్ర అమోఘంగా ఉందని జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు. శుక్రవారం జన్నారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్ఐ అనూష ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం సిసి కెమెరాల ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతోంది. గ్రామాల్లో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత పరిరక్షణలో ఇవి ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. అందువల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు తమ నివాసాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు అని పేర్కొన్నారు. అదే విధంగా ప్రజల్లో సిసి కెమెరాలపై అవగాహన పెంచేందుకు విలేకర్లు ప్రత్యేక కథనాల రూపంలో ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవయ్య, పోలీసు సిబ్బంది, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరసయ్య, సభ్యులు లింగన్న, సత్యం, మల్లేష్, వేణు శేఖర్, పవన్, రాజు, శంకర్, భాస్కర్, శ్రీను పాల్గొన్నారు.

# ఆసుపత్రి సేవలపై ఆరోగ్య మిత్ర డిస్ట్రిక్ కోఆర్డినేటర్ రాధిక ఆరా



ప్రజాపక్షం / సిర్పూర్ టి: ఆరోగ్య మిత్ర పథకం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని డిస్ట్రిక్ కోఆర్డినేటర్ రాధిక పేర్కొన్నారు. శుక్రవారం సిర్పూర్ టి మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలు, రోగులకు అందుతున్న చికిత్సా సౌకర్యాలు, ఆసుపత్రి నిర్వహణను సజావుగా కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని కోరారు. ముఖ్యంగా ఆరోగ్య శ్రీ పథకానికి చెందిన లబ్ధిదారులకు సేవలు సమర్థవంతంగా అందుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలోని విభాగాలను పరిశీలించిన రాధిక, వైద్యులు, నర్సులతో మాట్లాడి రోగుల ఆరోగ్య పరిస్థితిపై సమాచారం తీసుకున్నారు. మందుల లభ్యత, వైద్య పరికరాల వినియోగం, పారిశుధ్య పరిస్థితులపై సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో డిస్ట్రిక్ మేనేజర్ సత్యనారాయణ, ఆరోగ్య మిత్ర కార్యాలయ సిబ్బంది మందాకిని, ప్రమీల పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అరెస్టులా? విద్యార్థి సంఘాల నిరసన

ప్రజాపక్షం/మందమర్రి: హామీల అమలుపై ప్రశ్నించిన విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం దారుణమని, ఇది ప్రజాస్వామ్యానికి మచ్చ అని విద్యార్థి సంఘాల నాయకులు విమర్శించారు. శుక్రవారం చలో హైదరాబాద్ చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లే ప్రయత్నంలో ఉన్న బిఆర్ఎస్‌వి, బిఆర్ఎస్‌వై సోషల్ మీడియా, టివిజెఎస్, ఎఐఎస్ఎఫ్‌కు చెందిన బట్టు రాజ్‌కుమార్, ఎండి ముస్తఫా, సీపెల్లి సాగర్, బచ్చలి ప్రవీణ్‌కుమార్, అభిరామ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రజలను మోసం చేసిన హామీలను అమలు చేయలేకపోతే, ప్రశ్నించే వారిపై అక్రమ అరెస్టులు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసహనాన్ని వెల్లడిస్తున్నదన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500, కళ్యాణలక్ష్మిలో తులం బంగారం, మహిళా విద్యార్థులకు స్కూటీలు, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ వంటి హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్ల దోపిడీని అరికట్టకుండా, ప్రశ్నించిన వారిపై అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని బయటపెడుతుందన్నారు. తక్షణమే రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించి, విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు చేసినా ప్రజల కోసం పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.

# ఆహార భద్రత పథకంలో కంది పంపిణీ

ప్రజాపక్షం/జన్నారం: జాతీయ ఆహార భద్రత పథకం లో భాగంగా శుక్రవారం జన్నారం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు నాలుగు కేజీల కంది విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి పి. సంగీత మాట్లాడుతూ, ధాన్యం లేదా పత్తి పంటల తర్వాత పంటలను మార్చి వేయడం వల్ల భూసారం మెరుగుపడుతుందని తెలిపారు. ఇది యూరియా వాడకాన్ని తగ్గించడమే కాకుండా, రైతులకు ఎరువుల ఖర్చులు మిగిలిపోతాయని, నాణ్యమైన పంట దిగుబడి సాధ్యమవుతుందని వివరించారు. కందిని అంతర్ పంటగా గెట్లపై వేయడం వల్ల అదనంగా లాభం పొందవచ్చని, ఈ విధానం ప్రకృతి స్నేహంగా ఉండటంతో పాటు భవిష్యత్‌లో నేల పోషక గుణాలు మెరుగుపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు త్రిసంధ్య, దివ్య, అక్తర్, భీమయ్య, రాజన్నలు, రైతులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదులో తప్పులుండకూడదు.. ఆర్‌డిఓ

ప్రజాపక్షం/దండేపల్లి: ఓటర్ నమోదులో ఎలాంటి తప్పులు చోటు చేసుకోకూడదని, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రామాణికంగా ఓటర్ల వివరాలు నమోదు చేయాలని మంచిర్యాల ఆర్‌డిఓ శ్రీనివాస్ రావు సూచించారు. శుక్రవారం దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బూత్ లెవెల్ అధికారులకు ఓటర్ నమోదు ప్రక్రియపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా, స్పష్టతతో చేపట్టాలి. గ్రామాల్లో ఓటర్ల సమాచారం సక్రమంగా సేకరించాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిడులు లేకుండా, వివాదాలకు తావు లేకుండా పని చేయాలని, సమస్య తలెత్తిన ప్రతి సందర్భంలో పై అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రతి ఓటరుకు వారి హక్కు నిర్ధారణ అయ్యేలా నిర్వాహకులు బాధ్యతగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, డిటి మాధవి, ఆర్ఐ బొద్దుల భూమన్న, శిక్షకుడు చిట్ల రాజిరెడ్డి పాల్గొన్నారు.

# కేజీ వీల్స్ దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాపక్షం/దండేపల్లి: దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామానికి చెందిన బత్తుల నరేష్ ట్రాక్టర్‌కు చెందిన కేజీ వీల్స్ దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తహసీనొద్దీన్ తెలిపారు. బుధవారం సాయంత్రం మాదాపూర్ గ్రామానికి చెందిన పిట్టల సాయిరాం, బాలసాని సత్తయ్యలు బొలెరో వాహనంలో రాత్రి సమయంలో కేజీ వీల్స్ దొంగిలించి వెళ్లినట్లు నమ్మదగ్గ సమాచారం లభించిందని, తన సిబ్బందితో కలిసి దర్యాప్తు చేపట్టి చాకచక్యంగా అరెస్ట్ చేశామని ఎస్సై తెలిపారు. విచారణలో వారు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని, వారి వద్ద నుంచి రూ.80 వేల విలువగల కేజీ వీల్స్‌ను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, నేరాల నిర్మూలన కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని ఎస్సై తహసీనొద్దీన్ తెలిపారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలి

ప్రజాపక్షం/ సిర్పూర్ టి: పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాల్సిన బాధ్యత పాఠశాలలపై ఉందని మండల విద్యాధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రుద్రారం గ్రామంలో ఉన్న ఎంఎల్‌పిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వంటశాల, నిత్యవసర సరుకుల నాణ్యత, బియ్యం నిల్వలు, వండిన ఆహారం, పాఠశాల పరిసరాలను సమీక్షించారు. అనంతరం మండల విద్యాధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాల్సిన అవసరం ఉందని, వంట సరుకులు క్రమబద్ధంగా అమర్చుకొని, పరిశుభ్రత పాటిస్తూ వంటకాలను సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. అలాగే, పాఠశాల భవనం, మూత్రశాలలు, సౌచాలయాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరిగేలా చూడాలని సూచించారు. తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి శాస్త్రీయ దృక్పథం అవసరం



**ప్రజాపక్షం/కాగజ్ నగర్:** సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. కాగజ్ నగర్ బ్రాంచ్ సర్ సిల్క్ డివిజనల్ సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో మండల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఇన్స్పైర్ మనాక్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సైన్స్ నేర్చుకోవడం కేవలం శాస్త్రవేత్తలుగా లేదా ఇంజనీర్లుగా మారడానికే కాదు, సమస్యలను పరిష్కరించే శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయడమే అసలైన ఉద్దేశ్యమని, తాను సైన్స్ విద్యార్థి అయినా, సివిల్ సర్వీసెస్‌కి వెళ్లినప్పుడు శాస్త్రీయ దృక్పథంతోనే బోర్డును మెప్పించానని గుర్తు చేస్తున్నాను అని తెలిపారు. ఇన్స్పైర్ ప్రాజెక్టుల కోసం జిల్లా స్థాయిలో 6వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థుల నుండి ఐడియా కాంపిటీషన్ నిర్వహించి, ప్రతి పాఠశాల నుండి ఐదుగురు ప్రతిభావంతుల్ని ఎంపిక చేయాలని సూచించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ తాను కూడా ఇన్స్పైర్ మెరిట్ స్కాలర్‌షిప్ ద్వారా పిజి చదివిన విషయాన్ని వెల్లడించారు. విద్యార్థుల ఆలోచనలను ప్రాజెక్టుల రూపంలో ప్రోత్సహించాలని తెలిపారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రాజెక్టులు విద్యార్థుల్లో క్రియేటివిటిని పెంపొందించేలా ఉండాలని తెలిపారు. అనంతరం ఇన్స్పైర్‌కు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు మామిడాల తిరుపతయ్య, దుర్గాప్రసాద్, ఎఫ్ఎఓ దేవాజీ, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా సిఎం పిఎఫ్ సేవలు



**ప్రజాపక్షం/మందమర్రి:** సింగరేణి కార్మికులకు ఎలాంటి జాప్యం లేకుండా సిఎం పిఎఫ్ సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని సిఎం పిఎఫ్ రీజనల్ కమిషనర్ హరి పచౌరి తెలిపారు. శుక్రవారం మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిఎం దేవేందర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై సిఎం పిఎఫ్ పెన్షన్‌కు సంబంధించిన అన్ని లావాదేవీలు సి కేర్స్ పోర్టల్ ద్వారానే జరుగుతాయి. పెన్షన్ క్లెయిమ్‌లను వేగంగా పూర్తి చేయడానికి 'ప్రయాస్' అనే విధానాన్ని అమలు చేస్తున్నాం. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ లక్ష్యంగా క్లెయిమ్‌లను పరిష్కరిస్తున్నాం. మధ్యవర్తుల అవసరం లేకుండా కార్మికులు నేరుగా సేవలు పొందేందుకు మార్గాలు సిద్ధం చేశాం. వారి కష్టాలు తగ్గించేలా సిఎం పిఎఫ్ కార్యాలయం కృషి చేస్తోంది అని వివరించారు. ఈ సమావేశంలో ఎస్ ఓ టు జిఎం విజయప్రసాద్, రీజనల్ కమిషనర్ గోవర్ధన్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ పటేల్, డివైపిఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బొంగోని శంకర్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, రీజనల్ సిఎం పిఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెస్సి ఫారం అంగన్‌వాడీలు తనిఖీ చేసిన వైద్య సిబ్బంది



**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఎడపల్లి మండలం ఎమ్మెస్సి ఫారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలను ఎడపల్లి వైద్య సిబ్బంది శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో, అంగన్‌వాడీలో డ్రైడే, డ్రైడే శానిటేషన్ పనులను గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజును అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రోడ్లపై చెత్తచెదారం లేకుండా ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని వారు సూచించారు. డ్రైనేజీలో చెత్త పేరుకుపోకుండా శుభ్రం చేయాలని ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని అన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణకై నాళాలను ఫాగింగ్ చేపట్టడంతో పాటు ఆయిల్ బాల్స్ ను వదలాలని సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ రాజేశ్వర్, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల కోసమే రైతు భరోసా వేశారు



**ప్రజాపక్షం/ఆర్మూర్:** ఆర్మూర్ ప్రెస్‌క్లబ్ భవనంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారంమీడియా సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాలో యూరియా కొరతపై విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి మోర్చా నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యూరియా లేక రైతులు గోస పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎరువులు సప్లయి చేయగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందించడంలో విఫలమైందన్నారు. అలాగే 50వేల టన్నుల యూరియా తక్కువ ఇవ్వడం జరిగిందని దీంతో రైతులు అతలా కుతలం అవుతున్నారని అన్నారు. రైతులకు సరిపడా ఎరువులు లేక యూరియా కొరకు చెప్పులు పాసుబుక్కులు, వృద్ధులు లైన్‌లో గంటల తరబడి ఉన్నా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. వ్యవసాయాధికారులు రైతులు ఏఏ పంటలు వేస్తున్నారో నివేదికను తెప్పించుకొని రాష్ట్రప్రభుత్వం ఆ ప్రణాళిక ప్రకారం రైతులకు సరిపడా ఎరువులను అందిస్తే రైతులు ఇంత గోస పడాల్సిన అవసరం లేకుండేదని దీనికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. స్థానిక ఎన్నికలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పూర్తిస్థాయిలో వేశారు లేదంటే అది కూడా రైతులకు సున్నాగా మిగులుతుండే అనిఅన్నారు. బోనస్ వస్తుందని రైతులు సన్నరకం వడ్లు వేస్తే రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇప్పటివరకు బోనస్ రాకపోవడం చింతిస్తున్నామని పేర్కొన్నారు. రైతుల పట్ల మీరు ఇచ్చిన హామీలను తొందరగా నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.

## పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు అప్పగించిన పోలీసులు

**ప్రజాపక్షం/కెరమెరి:** ఫోన్లు పోగొట్టుకున్నా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ మధుకర్ తెలిపారు. కెరమెరి మండల కేంద్రానికి చెందిన పలువురు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా సిఇఐఆర్ పోర్టల్ ద్వారా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, పలు ఫోన్లను గుర్తించి శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితులకు అప్పగించారు. సిఇఐఆర్ పోర్టల్ ద్వారా అనుసంధానించబడిన సమాచారం ఆధారంగా మేము అనేక ఫోన్లను తిరిగి గుర్తిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో రాత్రివేళ భద్రతలేమి..?

**ప్రజాపక్షం/లక్షెట్టిపేట:** రాత్రిపూట బస్టాండ్‌లో భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని, ఫుట్‌పాత్ పై ఉండే వారి వల్ల ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. లక్షెట్టిపేట పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్‌లో రాత్రివేళ ఫుట్‌పాత్ మీద పడుకునే వారు, మద్యం సేవించిన వ్యక్తులు తిరుగడంవల్ల బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పగలంతా ప్రాంతంలో తిరిగిన వీళ్ళు, రాత్రి సమయంలో బస్టాండ్‌లోకి వచ్చి మద్యం మత్తులో ప్రయాణికులను బెదిరిస్తున్నారని బాధితులు తెలిపారు. ఈ నెల 2న రాత్రి హైదరాబాద్ వెళ్లేందుకు వచ్చిన కొంతమంది ప్రయాణికులను అక్కడ ఉన్న ఫుట్‌పాత్ గాళ్లు అడ్డగించి డబ్బులు డిమాండ్ చేయడమే కాకుండా ఇవ్వకపోతే చంపేస్తాం అంటూ బెదిరించారని ప్రయాణికులు పేర్కొన్నారు. బస్టాండ్ వద్ద నిరంతరంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా, వాటిని అడ్డుకునే వారెవరూ లేరని వారు వాపోతున్నారు. రాత్రిపూట ఇలాంటి పరిస్థితులు నివారించేందుకు పోలీసులు చొరవ చూపి, బస్టాండ్ పరిసరాల్లో ఫుట్‌పాత్ గాళ్ల తిష్ట వేయడాన్ని అడ్డుకోవాలని, ప్రయాణికులకు భద్రత కల్పించాలని కోరుతున్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలి



**ప్రజాపక్షం / జన్నారం:** ఇందిరమ్మ గృహాలు నాణ్యంగా, సకాలంలో పూర్తిచేయాలని హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ లాయక్ తెలిపారు. శుక్రవారం జన్నారం మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానికి గడువులోపే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించామని పేర్కొన్నారు. నిర్మాణాలలో నాణ్యత కచ్చితంగా పాటించాలని, లబ్ధిదారులు ఇళ్లను త్వరగా ఉపయోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణాలలో ఏ లోపాలు కనిపించినా తక్షణమే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇఒ రాహుల్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొహర్రం సందర్భంగా ఖాన్స్ కుటుంబం ప్రత్యేక ప్రార్థనలు

**ప్రజాపక్షం / సిర్పూర్ టి:** మొహర్రం సందర్భంగా బగిచాలోని ఇందాద్ హుస్సేన్ సమాధి వద్ద ఖాన్స్ కుటుంబ సభ్యులు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బగిచా గ్రామంలో నివసించే ఖాన్స్ కుటుంబ సభ్యులు మొహర్రం పురస్కరించుకొని సామూహికంగా ప్రార్థనలు చేసి, ఇందాద్ హుస్సేన్ సమాధికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు షర్బత్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిదాయత్ ఉల్లా ఖాన్, సజ్జద్ ఉల్లా ఖాన్, ఫైసల్ ఉల్లా ఖాన్, ఫర్హిన్ ఉల్లా ఖాన్, అత్ ఉల్లా ఖాన్, రిజ్వాన్ ఉల్లా ఖాన్, సమీర్ ఉల్లా ఖాన్, మొయిద్, వసీమ్ ఉల్లా ఖాన్, హిమాయత్ ఉల్లా ఖాన్, ఇమ్రాన్ ఉల్లా ఖాన్, అసిఫ్, బరాత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్‌కు నాకు ఎలాంటి సంబంధం లేదు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** పట్టణంలో ఇటీవల నెలకొన్న ప్రెస్‌క్లబ్ సంప్రదాయాలలో భాగంగా సీనియర్ జర్నలిస్టులైన గుండు జనార్ధన్ అనేవారు ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ సభ్యత్వం ఉన్నప్పటికి తన వ్యక్తిగత కారణాల వల్ల ఆ క్లబ్బు సభ్యత్వానికి శుక్రవారం రాజీనామాచేసినట్టు వారు ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటి నుంచి నాకు ఏ ప్రెస్‌క్లబ్‌తో సంబంధం లేదని పత్రికా ముఖంగా పేర్కొన్నారు. ఆర్మూర్ జర్నలిస్టులు గమనించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పెంటాఖుర్దు గ్రామంలో పల్లె దవాఖాన ప్రారంభం

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ మండలం పెంటాఖుర్దు గ్రామంలో శుక్రవారం పల్లె దవాఖానను ప్రారంభించారు. ఈ కార్యక్రమం చిట్టిపు రెడ్డి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివసాయి పటేల్, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు వీరన్న పటేల్, శ్రీనివాస్ రావు, పిఎసిఎస్ ఛైర్మన్ అమర్నాథ్ బాబు సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైద్య ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్ చేతుల మీదుగా పల్లె దవాఖానాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలకు వైద్య సదుపాయాలను చేరువ చేయడం సంతోషదాయకమన్నారు. ఇందుకు సహాయ సహకారాలు అందించిన గ్రామ పెద్దలను అభినందించారు. వైద్యం, విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చిన రోజున రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధర్శన్ పటేల్, మాజీ ఉప సర్పంచ్ షేక్ ఖురాన్, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ రమేష్ గౌడ్, డైరెక్టర్ జయరాం, ఇన్‌ఛార్జి డాక్టర్ శేఖర్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్మికులను కట్టు బానిసలు చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి!

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** జులై 9న జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి అని పిలుపుని వ్వడం జరిగింది.జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జయప్రదం చేయాలని శుక్రవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాస్త్రినగర్,లో కార్మిక సంఘాల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా, టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రాజన్న ఏఐటి యూసీ రాష్ట్ర నాయకులు ఎస్.ఎన్.రెడ్డి,ఐ.ఎఫ్.టి.యు జిల్లా కార్యదర్శి ఎం.హరిత లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస వేతనాలు నెలకు 26,000 ఇవ్వాలని,కనీస పెన్షన్ నెలకు 9000 ఇవ్వాలని,కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా మోడీ ప్రభుత్వం నేషనల్ ఫ్లోర్ మినిమం వేసును రోజుకు 178 రూపాయలుగా నిర్ణయించి కార్మిక ద్రోహానికి పాల్పడింది ఈ లేబర్ కోడ్లలో కనీస వేతన నిర్ధారణ బోనస్ పార్ములా ఓవర్ టైం అలవెన్స్ ఇన్స్టిట్యూట్ వంటివి నీరుగార్చబడ్డాయి.కోడ్స్లు సామాజిక భద్రత కోడు అమలు వల్ల ఉద్యోగులు పొందే ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతా నికి తగ్గిపోతుంది.ఈ కోడు అమలయితే భవిష్యత్తులో ఈపీఎఫ్ సౌకర్యం తొలగించడమే కేంద్ర ప్రభుత్వ పథ కాలను అమలు చేసే గ్రామపంచాయతీ వర్కర్స్,స్కీం వర్కర్స్ అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజన్నం లేబర్ డిపార్ట్మెంట్ స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టులో పని చేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపీఎఫ్ ఈఎస్ఐలు ఈ కోడ్ అనుమతించ కపోవడం చాలా అన్యాయం యాజమాన్యాల ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఈఎస్ఐ ను బలహీనపరుస్తున్నాయి ఇలాంటి కోడ్స్ వెంటనే రద్దు చేయాలని, ఈ సమస్యల పరిష్కారం కై జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయవలసిం దిగా కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో టీ.యు.సి.ఐ జిల్లా అధ్యక్షులు ఎం.బక్కన్న జిల్లా కార్యదర్శి ఆర్ రామ లక్ష్మణ్,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. గంగన్న జిల్లా నాయకులు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య వర్ధంతి వేడుకలు..

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నిర్మల్ కలెక్టరేట్ లో దొడ్డి కొము రయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అద నపు కలెక్టర్ కిషోర్ కుమార్,వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య శ్రామిక ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయ కుడని కొనియాడారు. ఆయన ఆదర్శాలను నేటి తరం యువతకు పరిచయం చేయాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కి చెప్పారు. ఈ కార్య క్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీని వాస్, జిల్లా అధికారులు నరసింహారెడ్డి, రమణ, సరోజ, విష్ణువర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, ఇతర శాఖల ఉద్యోగులు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** వెట్టి చాకిరి, దొర్లన్యాలకు దోపిడి వ్యతిరే కంగా భూమి కోసం భుక్తి కోసం, సామాజిక న్యాయం కోసం, అణగారిన ప్రజల కష్టానికి తగిన ఫలితం కోసం జరిగిన పోరాటంలో ముందుండి తుపా కుల తూటాలకు బలైన దొడ్డి కొము రయ్య చిరస్మరణీయుడు అని బిసి హక్కులసాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి తోపునూరు చక్రపాణి అన్నారు. శుక్రవారం జిల్లా బిసి హక్కుల సాధన కమిటి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బిసి హక్కుల సాధన సమితి నిజామాబాద్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ నిజాం నిరంకుశ రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అన్నారు. నేటికి జమీందారు భూస్వామ్య పెట్టుబడిదారి దోపిడి విధానం కొనసాగుతుందన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజలందరు పోరాటంచేసి వివ క్షపై విజయం సాధించాలన్నారు. ఈ సమావేశంలో రాధా కుమార్ రంజిత్కుమార్, ఓమయ్య, హన్మాండ్లు పాల్గొ న్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు ఘన నివాళులు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** దివంగత మాజీ ముఖ్యమంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘన నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లా డుతూ, రోశయ్య ప్రజాసేవలో సుదీర్ఘకాలం నిమగ్నమై దేశానికి చేసిన సేవలు,ఆయన పరిపాలనా దక్షత, నిష్కళంక రాజకీయ జీవితం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేదు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని రైతులకు యూరియా కొరత లేదని, అన్ని సోసైటీలు, ప్రైవేట్ దుకాణాలలో యూరియా పుష్కలంగా అందుబాటులో ఉందని ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్దిరామే శ్వర్ తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏవో సిద్దిరామేశ్వర్ సొసైటీల్లో తనిఖీ చేసి మాట్లాడుతూ.. మండ లంలోని మూడు సోసైటీల పరిధిల్లోనూ యూరియా నిల్వలు ఉన్నాయని, రైతుల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు యూరియాను తెప్పిస్తున్నామని తెలిపారు. రైతులు తమకు అవసరమైనప్పుడు మూడు దఫాలుగా యూరియాను తీసుకోవాలని, ఒకేసారి ఎక్కువ మొత్తంలో ఇళ్లలో నిల్వ చేసుకోవద్దని సూచించారు. రైతులకు అవసర మైనప్పుడు ఖచ్చితంగా యూరియా అందుబాటులో ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇప్పటి వరకు మండలంలో ఎక్కువ మొత్తంలో యూరియా వినియోగించ బడిందని, వర్షాలు కురిసిన తరువాత యూరియాకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని ఏవో వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతులు ఒకేసారి ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయవద్దని, ఇప్పటికే యూరియా నిల్వలు ఉన్న రైతులు అవసరం ఉన్న వారికి అందించాలని ఆయన కోరారు.రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నందున ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.

## సొంతగూటికి ఇక్రం

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన వేముల పలు కారణా లతో పార్టీ మారిన పటువురు నాయకులు మళ్ళీ బిఆర్ఎస్‌లో చేరుతున్నారు.ఇందులో భాగంగానే పట్టణంలోని 11వ వార్డుకు చెందిన మైనార్టీ నాయకుడు మహమ్మద్ ఇక్రం శుక్రవారం నాడు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీలో చెరారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన రేవంత్‌రెడ్డి తీరును నిరసిస్తు మళ్ళీ సొంత గూటికిలో చెరుతున్నట్లు ఇక్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, మాజీ జడ్పిటిసి రవి, భగత్, మాజీ ఎంపిటిసి సుర్జీల్, రహ మాన్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రీవెన్స్ లో చేసిన పిర్యాదుపై విచారించిన డిఎల్పిఓ..



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:** ఖానా పూర్ మండలం బీర్నంది గ్రామానికి చెందిన అఖిల్‌రెడ్డి తన ఇంటి పక్కన ఉన్న డ్రైనేజీ విషయంపై కలెక్టర్ కార్యా లయంలో చేసిన ఫిర్యాదు పై స్పందించి కలె క్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున నిర్మల్ డీఎల్పిఓ అజీజ్‌ఖాన్ విచారణ చేప ట్టారు.ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లా డుతూ డ్రైనేజీ ఒకే వైపు ఉండడం వల్ల వర్షపు నీరు ఎక్కువ వస్తుందని దాని ద్వారా అపరిశుభ్రత ఏర్పడుతుంది అని పారిశుధ్య సమస్య తలెత్తకుండా తాత్కాలి కంగా చర్యలు చేపడతామని సమస్య పరిష్కారం అయ్యేవ రకు సమయమనం పాటించాలని ఇరువురికి సర్ది చెప్పారు.ఇరువురి మధ్యలో ఆర్ అండ్ బి రోడ్డు ఉన్నందున ఆర్ అండ్ బి పర్మిషన్ లేకుండా ఎటువంటి చర్యలు చేప ట్టిన తగు చర్యలు ఉంటాయని ఇరువురికి తెలిపారు.అధికా రులతో డ్రైనేజీ వాటర్ రోడ్డు పైకి రాకుండా చూసుకొని వారికి సమస్య పరిష్కారం గురించి తగు విషయాలు సూచించాలని అన్నారు.డైనేజీ వాటర సమస్య ఉన్నందున ఇంకుడు గుంత వంటి వాటిని ఏర్పాటు చేసుకునే విధానం చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రత్నాకర్ రావు,పంచాయతీ సెక్రటరీ దేవేందర్,కారోబర్ హరీష్,ఫీల్డ్ అసిస్టెంట్ రాజమౌళి,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రైతులెవ్వరు అధైర్యపడవద్దు సరిపడ యూరియా..

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండల వ్యాప్తంగా యూరియా నిలువలు రైతులకు సరిపడా ఉన్నాయని రైతులేవరు అధైర్య పడవద్దని వ్యవసాయ అధికారిని ఏవో కృష్ణవేణి,తెలి పారు,ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మండల పిఎసిఎస్ యూరియా సప్లై సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ నిల్వలు ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు.ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు రైతులకు కావలసిన యూరియా నేరడి గొండ,కుమారి పిఎసిఎస్ లో,3,500 బ్యాగుల వరకు మరో రెండు రోజుల్లో వడూరులో 444 బ్యాగుల స్టాకును సప్లై కోసం అందుబాటులోకి తీసుకొస్తామని ప్రతిరోజు మండల వ్యాప్తంగా 5328 బ్యాగుల డిమాండ్ ఉందని ఆమె అన్నారు.ఈ కార్యక్ర మంలో ఏవో శ్యామ్,పిఎసిఎస్ సీఈవో నాగభూషణ్,కత్తి గంగయ్య,సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## డా.నీలియ, డా.వేణుగోపాలకృష్ణ దంపతులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** డాక్టర్స్ డే ని పురస్కరించుకుని నిర్మల్ లో డా.నీలిమ,డా.వేణుగోపాలకృష్ణ దంపతులకు వివిధ సంస్థలు ఘన సన్మానం చేశారు.వైద్య వృత్తిలో వారు చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ సన్మానం జరిగింది.నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంఓ(రిజిస్ట్రార్ మెడికల్ ఆఫీసర్)గా డా.వేణుగోపాలకృష్ణ ఉత్తమ వైద్యునిగా జాతీయ,రాష్ట్ర,జిల్లా స్థాయిలో పలు అవా ర్డులు,పురస్కారాలు అందుకున్నారు.ఆయన సతీమణి డా.నీలిమ సహకారంతో అనేక మెడికల్ క్యాంపులు,అవగాహన సద స్సులు,రక్తదాన శిబిరాలను నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు.వారిరువురూ ప్రజారోగ్య పట్ల అంకిత భావంతో చేసిన సేవలు ప్రశంసనీయం.

ఈ సన్మాన కార్యక్రమంలో వివేక్ కృష్ణ,ఉదయచంద్రతో పాటు సొసైటీ అధ్యక్షుడు అన్వర్ పాషా,సభ్యులు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) అధ్య క్షుడు డా.మురళీధర్, సభ్యులు డా.రామకృష్ణ, డా.కృష్ణంరాజు, డా.సంతోష్, డా.సుచిన్,డా.వరుణ్,డా.సుజనిత, డా.చంద్రిక, డా.స్రవంతి, డా.విద్యుల్లత, టీఎన్‌జీఓ అధ్యక్షుడు ప్రభాకర్, దేవ రావ్, అనిల్, రాజేశ్వర్, ఇతర వైద్య సిబ్బంది, కళాకారులు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్‌లో విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**
ఉపకార వేతనాలు పొందుతున్న విద్యార్థుల వివరాలను జాతీయ స్కాలర్‌షిప్ వెబ్‌సైట్ లో త్వరగా నమోదు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు ప్రధానోపాధ్యాయులకు ఆదేశిం చారు.గడువులోగా వివరాలు ఇవ్వకపోతే విద్యార్థులు ఆర్థికంగా నష్టపోతారని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ రామా రావు,ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ముదారపు పరమేశ్వర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.

ఈ ఏడాది 54 మంది కొత్త నమోదు చేయాలి.గతంలో ఉపకార వేతనం పొందిన 83 మంది విద్యార్థుల వివరాలను పునరుద్ధరించా లని సూచించారు.విద్యార్థి పేరు బ్యాంకు ఖాతాలో,ఎంపిక జాబి తాలో ఒకేలా ఉండాలి,విద్యార్థికి భారతీయ స్టేట్ బ్యాంకు లేదా ఏదైనా జాతీయ బ్యాంకులో ఖాతా తప్పనిసరి,పోస్ట్ ఆఫీస్,గ్రామీణ బ్యాంకు ఖాతాలు చెల్లవు,ఉమ్మడి ఖాతాలు,సంరక్షకుల లేదా ఉపా ధ్యాయుల ఖాతాలను ఉపయోగించకూడదు,ఈ సూచనలు పాటిం చకపోతే ఉపకార వేతనాలు రద్దు అవుతాయని వారు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల బ్యాక్ లాగ్ ఎంట్రాన్స్ పరీక్షలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల కేంద్రం శివారులోని తెలం గాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలలో 6,7,8,9వ తరగతుల్లో ఖాళీగా ఉన్న బ్యాగ్‌లాగ్ సీట్ల భర్తికి శుక్రవారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పాఠశాలలో 6,7,8తరగ తుల్లో 16ఖాళీలు ఉండగా, 6వ తరగతిలో 122మందికి 117మంది, 7వ తరగతిలో 112మందికి 105మంది, 8వ తరగ తిలో 117మందికి 112మంది విద్యార్థులు పరీక్ష రాశారు. మొత్తం 351మందికి 334మంది పరీక్ష రాయగా 17మంది గైర్హాజరయ్యా రని బ్యాక్‌లాగ్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గంగాశంకర్ తెలిపారు.

# నాణ్యమైన విత్తనాలు,ఎరువులే లక్ష్యం...

**ప్రజాపక్షం/దిలావర్పూర్:** రైతులను మోసాల బారి నుండి రక్షించేందుకు,నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు అందుబాటులో ఉండేలా చూసేందుకు జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్,వ్యవసాయ సహాయ సంచాలకులు విద్యాసాగర్ శుక్రవారం మండలంలోని వివిధ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనీఖీలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.అధికారులు విత్తనాలు,ఎరువులు,పురుగుమందుల దుకాణాలో రికార్డులను,స్టాక్ వివరాలను నిశితంగా పరిశీలించారు.ముఖ్యంగా,విత్తనాల గడుపు తేదీలు,ఎరువుల నాణ్యత,క్రిమిసంహారక మందుల నిల్వ పద్ధతులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.నాణ్యమైన ఉత్పత్తులు రైతులకు చేరాలని,అలాగే ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు జరగాలని వారు స్పష్టం చేశారు.నాణ్యత లేని ఉత్పత్తులను విక్రయించి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు దుకాణ యజమానులను హెచ్చరించారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో విత్తనాలు,ఎరువులకు డిమాండ్ పెరుగుతుందని,ఈ సమయంలో అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని గుర్తించి ఈ తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.రైతులు తాము కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని,ఏదైనా అనుమానం ఉంటే లేదా అధిక ధరలకు విక్రయించినట్లు తెలిస్తే వెంటనే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగతాయని అధికారులు స్పష్టం చేశారు.




## బుద్ధునితో నా ప్రయాణం' నాటిక పోస్టర్ విడుదల

**ప్రజాపక్షం/వాంకిడి:**వాంకిడి మండల కేంద్రంలో 'బుద్ధునితో నా ప్రయాణం' నాటిక పోస్టర్లను శుక్రవారం భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నాయకులు విడుదల చేశారు. వర్ష వాస్ కార్యక్రమంలో భాగంగా నాటికను ప్రారంభ దినమైన జూలై 9న కాగజ్ నగర్‌లోని వినయ్ గార్డెన్‌లో, 10న వాంకిడి మండలంలోని ప్రసాద్ ముండే ఫంక్షన్ హాల్‌లో ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అశోక్ మాహుల్కర్ మాట్లాడుతూ, నాటికను కుటుంబ సభ్యులతో కలిసి వీక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మాజీ డిజిపి, బుద్ధవనం మెంటర్ కెకె. రాజా, ప్రమాదములు, సూర్యప్రకాశ్, అశోక్ మాహుల్కర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దుర్గం దర్గాజీ, ఉప్రే విజయ్, దుర్గం సునీల్ కుమార్ సమన్వయిస్తున్నారు. బౌద్ధ సంఘం, అంబేద్కర్ సంఘం నాయకులు, యువజన సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు..



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డా.కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు శుక్రవారం నిర్మల్ లెక్టరేట్ ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా రోశయ్య సేవలు నిరుపమానమని కొనియాడారు. ఆయన నిస్వార్థ సేవాభావంతో కూడిన నాయకుడని, పదవుల కోసం కాక,పరిపాలన కోసం జీవించిన మహనీయుడని పేర్కొన్నారు.సాధారణ కుటుంబం నుంచి వచ్చి అసాధారణ నాయకుడిగా ఎదిగిన రోశయ్య,స్వచ్ఛతకు, పరిపాలనలో నిబద్ధతకు ప్రతీకగా నిలిచారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, నరసింహరెడ్డి, రమణ, సరోజ, విష్ణువర్ధన్, శ్రీకాంత్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు రైతులు ఆందోళన చెందవద్దు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని శెట్పల్లి సోసైటీ పరిధిలోని శెట్పల్లి ధర్మోరా, మోర్తాడ్ సోసైటీ పరిధిలోని వడ్యాట్ రైతులకు శుక్రవారం యూరియా సరఫరా చేయడం జరిగిందని మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ కుమార్ తెలిపారు. రైతులకు అవసరానికి సరిపడా యూరియా అందించడం జరుగుతుందని రైతులు ఎవరూ కూడా అవసరానికి మించి యూరియా తీసుకొని కృత్రిమ కొరత సృష్టించవద్దని చెప్పారు. ఇప్పటి వరకు మండలానికి 1166.65మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందన్నారు.



## ప్రతి విద్యార్థి యొక్క ప్రగతి ముఖ్యం

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని మండల ప్రాథమిక పాఠశాలని మండల విద్యాశాఖ అధికారి భూమా రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించి విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని ప్రతి విద్యార్థి ప్రగతిపై ఉపాధ్యాయులని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సుచి సుభ్రతే విద్యార్థుల ప్రగతికి సామర్థ్యాల పెంపునకు ఉపయోగపడతాయని ఆ రకంగా ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి రానున్న 20 రోజుల్లో విద్యార్థులలో మెరుగైన ప్రగతి కనబడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## తూటి పొదలు, పిచ్చిమొక్కలే కనిపిస్తాయి



**ప్రజాపక్షం/నందిపేట్ :** ప్రభుత్వం సాగు నీటి రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని, లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా వాస్తవంగా అలా జరగడం లేదు. నందిపేట్‌కు వచ్చే నిజాంసాగర్ డి 74 ప్రధాన కాలువనే నిదర్శనం. నందిపేట్ మండలంలోని 12 గ్రామాలకు ఈ కాలువ ద్వారా నీళ్లు అందుతాయి. ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ కాలువ మరమ్మతులకు నోచుకోకపోవడం విడ్డూరకరం. నీటిపారుదల శాఖ పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరం. సాగునీళ్లు పంట పొలాల వరకు రావాలంటే రైతులే డబ్బులు ఖర్చు పెట్టి కాలువలను శుభ్రం చేసుకొంటున్నారు. అధికారులను అడిగితే ప్రభుత్వం డబ్బులు మంజూరు చేయడం లేదని మేమే జేబుల్లోనుంచి ఖర్చుచేసి చిన్న చిన్న పనులు చేయిస్తున్నామని చెబుతున్నారు. ప్రధాన కాలువ నుంచి గ్రామాలకు వచ్చే కాలువలు, పంట పొలాలకు వెళ్ళే కాలువలు రైతులే చేయించుకోవాలని, ఏ.ఈ ప్రవీణ్ చేతులు ఎత్తివేశారు. దీంతో రైతులు ఎకరానికి రూ. 300 నుంచి 400 రూపాయలు జమచేసి ప్రోక్లీన్‌తో శుభ్రం చేయించుకొని పొలాలు పారించుకుంటున్నారు. ప్రధాన కాలువకు ఉన్న తూములు, తలుపులు విరిగిపోయి నీళ్లు వృధా పోతున్నాయి. ఎప్పుడో ఒకసారి తూములు రిపేరు చేయించారు. ఈ కాలువ ద్వారా సుమారు 30 నుంచి 40 వేల ఎకరాలకు నీరందిస్తుంది. ప్రభుత్వం, ప్రజా ప్రతినిదులు, అధికారులు స్పందించాలని, ప్రధాన కాలువ మరమ్మతులు చేయించి ఆనవాళ్లు లేకుండా పోతున్న సబ్ కెనాల్‌లు బాగు చేయించి పేద రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కల్పించుకోవాలని రైతులు కోరుతున్నారు.

## దొడ్డి కొమరయ్య వర్ధంతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట మొదటి అమరుడు కా॥ దొడ్డి కొమురయ్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, ఓమయ్య అన్నారు. శుక్రవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించామన్నారు. కార్యక్రమంలో నాయకులు రంజిత్, రాధాకుమార్, సురేష్ పాల్గొన్నారు.

## నస్పూర్‌లో ఓపెన్ ప్లాట్ల బహిరంగ వేలం

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** బోర్డు నిర్ణయించిన ధరకే ఓపెన్ ప్లాట్లను వేలం ద్వారా అమ్మకం జరుగుతుందని హౌసింగ్ బోర్డ్ కార్యనిర్వాహక ఇంజనీర్ అంకం రావు తెలిపారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నస్పూర్ గేటు సమీపంలోని సుమంగళి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11:30 గంటలకు వేలం ప్రారంభమవుతుందని చెప్పారు. ఆసక్తి గల వారు నమోదు సమయంలో రూ. 2,00,000 డిమాండ్ డ్రాఫ్ట్‌తో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7396262782, 9381062746 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ అజయ్ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ పృధ్వి సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు కోడిగుడ్ల సరఫరా కోసం వివరాలు సమర్పించాలి

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థులకు కోడిగుడ్లు అందించేందుకు అవసరమైన వివరాలు వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కోడిగుడ్లు కొనుగోలు కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని మినహాయించి మిగిలిన విద్యాలయాలకు కోడిగుడ్లు సరఫరా చేసేందుకు ఈ టెండర్ ద్వారా సరఫరాదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. ఇందుకోసం విద్యార్థుల సంఖ్య, అవసరమైన గ్రుడ్ల పరిమాణం, వసతుల వివరాలను ప్రతీ విద్యాసంస్థ తక్షణమే సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, మైనారిటీ సంక్షేమ అధికారి నదీమ్ అహ్మద్, గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, పశుసంవర్ధక శాఖ అధికారి సురేష్, మార్కెటింగ్ అధికారి అశ్వక్ హుస్సేన్, ఎస్సీ అభివృద్ధి అధికారి సజీవన్, పాఠశాలల ప్రిన్సిపాళ్లు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ప్రతి ఒక్కరూ వనమహోత్సవంలో భాగస్వాములై మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం మెడికల్ కళాశాల ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవంలో ఆమె మాట్లాడుతూ, వాతావరణ సమతుల్యతకు చెట్లు ఎంతో అవసరమని, భవిష్యత తరాలకు సహజ వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్, సూపరింటెండెంట్ పాషా, శ్యాంబాబు, సుమంత్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ లలిత, ఎపిఓ బుచ్చన్న, వైద్య విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై షీ టీం అవగాహన

**ప్రజాపక్షం/సిర్పూర్ టి:** సిర్పూర్ టి మండలంలోని వేంపల్లి జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించామని కాగజ్‌నగర్ షీ టీం తెలిపింది. శుక్రవారం జిల్లా ఎస్పి కాంతిలాల్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో డ్రగ్ అవేర్‌నెస్, ఎన్‌డిపిఎస్ చట్టం, సైబర్ క్రైమ్ అంశాలపై విద్యార్థులకు వివరించారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే శిక్షలు, సంబంధిత చట్టాలను తెలియజేశారు. మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే డయల్ 100 లేదా షీ టీం నంబర్ 8712670565కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు స్వప్న, రజిని పాల్గొన్నారు.

## కొండూరులో దొడ్డి కొమరయ్య వర్ధంతి

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండలంలోని కొండూరు గ్రామంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి జరుపుకున్నారు. తెలంగాణ కోసం ఆయన చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ వర్ధంతి సభలో డిసిసి డెలిగేట్ దేవిదాస్ గౌడ్ కుర్మె సంఘ నాయకులు బోగన్న, గంగా సాయిలు, భూమేష్ కుర్మె సంఘ సభ్యులు పాల్గొన్నారు.